అంగన్‌వాడీలకు 'భగీరథ' అందుతున్నదా..?

ఆరా తీసిన అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): ''అంగన్‌వాడీ కేంద్రాలకు మిషన్ భగీరథ నీళ్లు అందుతున్నాయా..? ఎన్ని కేంద్రాలకు కనెక్షన్లు ఉన్నాయి..?'' అని, ఐసీడీఎస్ అధికారులను మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్ ఆరా తీశారు. ఆయన శుక్రవారం జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనీనాతో కలిసి జిల్లాలోని 11 ప్రాజెక్టుల సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, మిషన్ భగీరథ డీఈలు, ఏఈలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని కేంద్రాలకు పైప్‌లైన్లు ఉన్నాయని, వీటిలో అనేకం పని చేయడం లేదని సీడీపీవోలు చెప్పారు. తాము కొత్తగా వచ్చామని, పూర్తి సమాచారం సేకరిస్తామని చెప్పారు. 'పసి పిల్లలకు పంపు నీళ్లేనా..?' శీర్షికన 'నమస్తే'లో కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే.

పని ప్రదేశంలో రిబ్బన్లు ఏర్పాటు

రామవరం, ఫిబ్రవరి 21: 'ఆదమరిచారా... అంతే సంగతి' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో శుక్రవారం ప్రచురితమైన కథనానికి సింగరేణి అధికారులు స్పందించారు. సింగరేణి రైల్వే పనులు జరుగుతున్న చోట 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' అని తెలిపే రిబ్బన్లను, పని ప్రదేశపు గుంతల వైపునకు వాహనాలు రాకుండా రోడ్డు పక్కన మట్టి కుప్పలను ఏర్పాటు చేయించారు.

ఎస్సీ బాలుర వసతిగృహాన్ని సందర్శించిన కలెక్టర్

సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 21: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం రాత్రి సందర్శించి విద్యార్థులతో కలిసి బస చేశారు. వసతి గృహంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. రికార్డులు, విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. బియ్యం బస్తాలను తనిఖీ చేశారు. అనంతరం వసతి గృహం పరిసరాలను పరిశీలించి మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్టడీ అవర్‌లో విద్యార్థులను గణితంలో పలు ప్రశ్నలు అడిగి సామర్థ్యాలను తెలుసుకున్నారు. ఎలాంటి వత్తిడి లేకుండా విద్యార్థులు చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన రామక్క జాతర

పూజలు చేస్తున్న ఎస్సీ రోహిత్ రాజ్

ఆళ్లపల్లి, ఫిబ్రవరి 21: కోమరం వంశీయులు ముడు రోజులుగా నిర్వహిస్తున్న రెక్కల రామక్క జాతర శుక్రవారం కల్యాణంతో ముగిసింది. ఊరగుట్ట నుంచి రెక్కల రామక్క రాగా, పాండవుల గుట్ట నుంచి వనం రావడంతో శుక్రవారం తెల్లవారుజామున కొమరం వంశీయులు కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులు రెక్కల రామక్కదేవతను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. జాతరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ రోహిత్ రాజ్ హాజరుకాగా ఆలయ కమిటి సభ్యులు గిరిజన సంప్రాదాయలతో స్వాగతం పలికారు. రామక్క దేవతను దర్శించుకున్నారు. ఎస్సీని శాలువతో సన్మానించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. మావోస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను, టేకులపల్లి సీఐ సురేశ్, ఎస్సై రతీశ్, నాయకులు కొమరం హనుమంతరావు, కొమరం వెంకన్న, కొమరం లక్ష్మణరావు, పాయం నర్సింహారావు, ఆలయ కమిటి సభ్యులు కొమరం సత్యనారాయణ,కొమరం రాంబాబు(టీచర్), కృష్ణంరాజు, రవి, వెంకటేశ్, సతీశ్ పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ

భద్రాచలం, ఫిబ్రవరి 21: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

న్యాయవాది వసంతరావుకు అరుదైన గౌరవం

భద్రాచలం, ఫిబ్రవరి 21: భద్రాచలం పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది ప్రస్తుత హైకోర్టు న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న టీ.వసంతరావుకు అరుదైన గౌరవం దక్కింది. రాష్ట్ర మత్స్యకార సహకార సంస్థ గ్రామీణ నీటిపారుదల శాఖ స్టాండింగ్ కౌన్సిల్‌గా వసంతరావును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. వసంతరావును ప్రభుత్వం కౌన్సిల్‌గా నియమించడం పట్ల భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట దేవదానం, సభ్యులు, న్యాయవాదులు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

* I, **AMGOTH RAVINDRA NAIK,** S/o AMGOTH BABU, Residing at H.No: 1-121, Kotha Thanda Village, Andanala Padu, Mannegudem, Seerole Mandal, Mahabubabad District, Telangana State - 506381, have changed my name to **AMGOTH RAVINDAR NAIK.** Henceforth, I shall be known as **AMGOTH RAVINDAR NAIK** for all purposes.

KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వ్యవసాయ అధికారిపై ఏసీబీ దాడికి ఖండన

అశ్వాపురం, ఫిబ్రవరి 21: మండల వ్యవసాయ అధికారి సాయిశాంతన్ కుమార్‌పై ఏసీబీ దాడి దురదృష్టకరమని, దాడినితీవ్రంగా ఖండిస్తున్నామని రైతుసంఘం మండల కమిటీ సభ్యులు ఖండించారు. శుక్రవారం అశ్వాపురంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. మండలంలో రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రైతుపక్షపాతిగా పనిచేసే అధికారిపై ఏసీబీ అధికారులు దాడిచేసేందుకు కొందరు కుట్ర పన్నారని, నిజానిజాలు అధికారులు నిగ్గుతేల్చాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మండేపూడి సాంబశివరావు, బద్దం శంబిరెడ్డి, పగడాల అశోక్‌రెడ్డి, తూము వెంకన్న, సర్గం రాఘవులు, పీసీకేసీ సుధాకర్ రెడ్డి, సింగం సత్యనారాయణ, గొడుగు వెంకన్న పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

మాతృ భాష.. అమ్మతో సమానం

భద్రాచలం: కవితలు వినిపిస్తున్న విద్యార్థులు, ములకలపల్లి: మాతృభాషా దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం, అశ్వారావుపేట టౌన్: నందమూరినగర్ స్కూల్‌లో..

అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 21: మాతృ భాష.. అమ్మతో సమానమని అశ్వారావుపేట స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం పరుచూరి హరిత అన్నారు. అడగకుండానే అమ్మ అన్నీ సమకూర్చినట్లుగానే, మాతృ భాష కూడా అన్ని రకాలుగా సహాయపడుతుందని అన్నారు. అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో, నందమూరి నగర్ పాఠశాలలో శుక్రవారం మాతృభాష వేడుకల్లో ఆమె మాట్లాడారు. అందరికీ మంచి నడవడికను మాతృ భాష నేర్పుతుందని అన్నారు.

అశ్వారావుపేట రూరల్: మామిళ్లవారిగూడెం పాఠశాలలో పాట పడుతున్న విద్యార్థులు

ములకలపల్లిలో..

ములకలపల్లి, ఫిబ్రవరి 21: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జానపద నృత్యాలు, తెలుగు కవులపై క్విజ్; పద్య పఠనం కార్యక్రమాలను తెలుగు, సోషల్ టీచర్లు కుమారి, చంద్రకళ నిర్వహించారు. ఇన్‌చార్జ్ హెచ్ఎం భావ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ రూరల్‌లో..

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 21: మండలంలోని లక్ష్మి దేవిపల్లి(ఎస్) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాతృభాష దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ నిర్వహించారు. మాతృభాష ఔన్నత్యంపై విద్యార్థినులు నృత్యం ప్రదర్శించారు. వైస్ ప్రిన్సిపాల్ మాధవి, తెలుగు శాఖ అధిపతి డాక్టర్ స్వరూపరాణి, అధ్యాపకులు శ్రీనివాస్, అరుణకుమారి, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్‌లో..

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 21: మండలంలోని మామిళ్లవారిగూడెం జడ్పీహెచ్ఎస్‌లో వ్యాస రచన, పాటల పోటీలు జరిగాయి. విజేతలకు బహుమతులను ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావు ప్రదానం చేశారు.

ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాలలో..

భద్రాచలం, ఫిబ్రవరి 21: భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శుక్రవారం తెలుగుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హవీలా మాట్లాడుతూ మాతృబాష పరిరక్షణతో పాటు ఇతర బాషలను గౌరవించాలని అన్నారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థుల్లో కోయ, కొలామి, ఉర్దూ, బంజారా మాతృ బాషగా ఉన్నవారు కవితలు చదివి వినిపించారు. అనంతరం జరిగిన క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అకడమిక్ ఇన్‌చార్జి హిమజ, అధ్యాపకులు జాయ్‌కిరణ్, వరాలబాబు, లక్ష్మి దేవి, బాలాజీ, గోపయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

లిటిల్‌ఫ్లవర్స్ పాఠశాలలో..

భద్రాచలం, ఫిబ్రవరి 21: పట్టణంలోని లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాసవరప్రసాద్, మాగంటి రమేశ్‌బాబు మాట్లాడుతూ తల్లిని ఎలా గౌరవిస్తామో మాతృభాషను కూడా అలాగే గౌరవించాలన్నారు. కార్యక్రమంలో తులసీదాస్, బాలా జీ, వేణు, శ్రీను, కో-డైరెక్టర్ మాగంటి సాయి సూర్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మసకబారుతున్న బొగ్గుట్ట 'వెలుగు'

ఇల్లెందు రూరల్, ఫిబ్రవరి 21: బొగ్గు ఉత్పత్తితో దేశానికే 'వెలుగు'ను అందించిన బొగ్గుట్ట.. నేడు మసకబారుతున్నదని టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్.రంగనాథ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన శుక్రవారం ఇల్లెందులో విలేకరులతో మాట్లాడారు. జేకే ఓసీ జీవితం కాలం ఈ మార్చి నెలతో ముగుస్తుందనీ, పూసపల్లి ఓసీ ఎప్పుడు ప్రారంభమవుతుందో తెలియదని అన్నారు. బొగ్గు లేకపోవడంతో 21 ఇంక్లైన్ గనిని మూసివేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. మూడేళ్ల నుంచి ఇక్కడ ఉత్పత్తి సరిగ్గా రానప్పటికీ.. కార్మికులను కాపాడేందుకు, బొగ్గుట్టను కాపాడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం, టీబీజీకేఎస్ కృషి చేశాయని అన్నారు. ఒకవైపు- పాత బావులు మూతబడుతున్నాయని, మరోవైపు- కొత్త బావులు రావడం లేదని, బొగ్గుట్ట భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి కార్మికులు ఇతర ప్రాంతాలకు బదిలీ కాకుండా చూడాలని గుర్తింపు/ప్రాతినిధ్య సంఘాలను కోరారు. ఉపాధ్యక్షుడు జాఫర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు తోటల పరిశీలన

అశ్వారావుపేట, ఫిబ్రవరి 21: మండలంలోని ఊట్లపల్లి గ్రామంలోగల వర్జీనియా పొగాకు తోటలను పుగాకు బోర్డు జంగారెడ్డిగూడెం ఆక్షన్ సూపరింటెండెంట్ సురేంద్ర కుమార్ శుక్రవారం పరిశీలించారు. పొగాకు గ్రేడింగ్‌ను తనిఖీ చేశారు. సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ ప్రశాంత్, పొగాకు కంపెనీ ప్రతినిధులు ఆదర్శ్, రాంబాబు, నాగేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

కీలక ఖనిజాల ఉత్పత్తి అత్యవసరం

సింగరేణి సీఎండీ బలరాం

మాట్లాడుతున్న సింగరేణి సీఎండీ బలరాం

కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 21: బ్యాటరీ వాహనాలు, సోలార్ విద్యుత్ వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి కీలక ఖనిజాలకు అనూహ్య డిమాండ్ ఏర్పడుతోందని సింగరేణి సీఎండీ బలరాం అన్నారు. వీటి విషయంలో మన దేశం స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వరంగ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కీలక ఖనిజాలపై క్రిటికల్ మినరల్స్ అసోసియేసన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శుక్రవారం జాతీయ స్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాట్లాడారు. 2070నాటికి భారత్‌ను కర్బన ఉద్గార రహిత నెట్ జీరో దేశంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇది నెరవేరాలంటే దేశీయ ఖనిజ పరిశ్రమల క్రిటికల్ మినరల్స్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. కీలక ఖనిజాలపై పరిశోధన, అన్వేషణ, ఉత్పత్తి వంటి విషయాల్లో ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరమని అన్నారు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బీఎస్ మూర్తి, సింగరేణి ఈడీ (సీఎం), జీఎం కో-ఆర్డినేషన్ ఎస్‌డీఎం సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేసన్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ చైతన్య మోయి గంగూలి, ఎండీ సందీప్ హమిల్టన్, సింగరేణి జీఎంలు మనోహర్ నారాయణరావు పాల్గొన్నారు.

నేటి నుంచి కోలిండియా అథ్లెటిక్స్ పోటీలు

కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 21: కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఈ నెల 22, 23 తేదీల్లో సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కోలిండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరగనున్నాయి. వీటి ఏర్పాట్లను శుక్రవారం జీఎం (పర్సనల్) కవితానాయుడు పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఈ పోటీలలో కోలిండియా పరిధిలోని 10 బొగ్గు సంస్థల జట్లలో సీఐఎల్ మినహా మిగతా వాటి (సింగరేణి, బీసీసీఎల్, సీసీఎల్, సీఎంపీడీఐ, ఈసీఎల్, ఎన్‌సీఎల్, ఎస్ఈసీఎల్, ఎంసీఎల్, డబ్ల్యూసీఎల్) నుంచి 284 మంది క్రీడాకారులు పాల్గొంటారని చెప్పారు. 38 విభాగాల్లో ఈ పోటీలు ఉంటాయన్నారు. శుక్రవారం జరిగే ప్రారంభ వేడుకలో సంస్థ డైరెక్టర్ సత్యనారాయణ, ఆదివారం జరిగే ముగింపు వేడుకలో సేఈఎండీ బలరాం పాల్గొంటారని చెప్పారు. విజేతలకు బహుమతులను సీఎండీ అందజేస్తారని చెప్పారు. ఏజీఎం రాజీవ్‌కుమార్, డీజీఎం(పర్సనల్)లు రాజేంద్ర ప్రసాద్, రాజగోపాల్, రాజశేఖర్, సుశీల్‌కుమార్, కిరణ్‌కుమార్, కమ్యూనికేషన్స్ ఆఫీసర్ శ్రీనివాసరావు, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పాస్‌నెట్ పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడిపై సమీక్ష

పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 21: వేసవిలో గ్రామాల్లో మంచినీటి ఎద్దడి నివారణపై అధికారులతో తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పనిచేయని చేతి పంపులకు వెంటనే మరమ్మతులు చేయించాలని, మంచి నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని, పైపుల మద్య లీకేజీలను నివారించాలని ఆదేశించారు. వేసవిలో విద్యుత్ వినియోగం పెరుగుతుందని చెప్పారు. దీనికి తగినట్లుగా సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద రోడ్ల పనులను మార్చి 15వ తేదీ లోపు పూర్తి చేసి, అదే నెల చివరి లోపు కూలీ చెల్లించాలని ఆదేశించారు. ఎంఈవో శ్రీరామ్మూర్తి, ఈవో శంభోశంకర్, ఏపీవో పోరండ్ల రంగా, ఏపీఎం రాంబాబు, ఏఈలు ప్రతాప్, శ్రీనివాస్, మహేశ్వరి పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లిలో..

అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 21: వేసవిలో నీటి ఎద్దడి నివారణపై తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో మహాలక్ష్మి శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సాగు-తాగు నీరు, విద్యుత్ సమస్యలు, రైతు భరోసా, రేషన్ కార్డుల మంజూరు తదితరాలపై చర్చించారు.

సింగరేణి పాఠశాలను సందర్శించిన జిల్లా సైన్స్ ఆఫీసర్

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 21: మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలను సింగరేణి ఎడ్యుకషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్, జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు వరల్డ్ థింకింగ్ డేను పురస్కరించుకొని స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు సలహాలు, సూచనలు చేశారు. రాష్ట్రపతి అవార్డు పొందే వరకు మీకు కావాల్సిన సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ఉత్సాహంగా చదువుకోవాలన్నారు. అనంతరం ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ, జిల్లా సైన్స్ ఆఫీసర్లను సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం కల్యాణి, ఉపాధ్యాయులు కృష్ణబాబు, లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు దోచిపెట్టే పద్ధతిలో కేంద్ర బడ్జెట్

ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డాక్టర్ పాపారావు

భద్రాచలం, ఫిబ్రవరి 21: జీఎస్టీ పేరుతో ప్రజలపై పన్నులు వేసి వారి సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు దోచిపెట్టే పద్ధతిలో కేంద్ర బడ్జెట్ ఉందని ప్రముఖ ఆర్థిక విశ్లేషకుడు డాక్టర్ పాపారావు అన్నారు. శుక్రవారం ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సరళీకరణ, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణకు ఊతమిచ్చే పద్ధతిలో ఉందన్నారు. ఈ బడ్జెట్ కొందరు ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టేవారికి మినహా దేశంలో జనాభా మొత్తానికి వ్యతిరేక బడ్జెట్ అన్నారు. ఈ బడ్జెట్‌లో కార్మిక సమస్యల ఊసేలేదని, రైతులకు కనీస మద్దతు ధర గ్యారంటీ చేసే చట్టం గురించి చర్చించలేదన్నారు. సదస్సులో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం స్వామి, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు నాదెళ్ల లీలావతి, గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీనివాస్, నాయకులు కోరాడ శ్రీనివాస్, పీ.సంతోశ్‌కుమార్, జీఎస్ శంకర్‌రావు, బీబీజీ తిలక్ పాల్గొన్నారు.

వామపక్ష ప్రజాతంత్ర ప్రత్యామ్నాయ దిశగా అడుగులు వేయాలి

దుమ్ముగూడెం, ఫిబ్రవరి 21: వామపక్ష ప్రజాతంత్ర ప్రత్యామాయ దిశగా అడుగులు వేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కె.బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ములకపాడు సెంటర్‌లో యలమంచి సీతారామయ్య భవనంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కారం పుల్లయ్య అధ్యక్షతన జరిగిన రెడ్ బుక్ డేలో మాట్లాడారు. దేశంలో బీజేపీ ముందుకు తెస్తున్న హిందూత్వ ఎజెండాను అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా లౌకికతత్వ ప్రజాస్వామిక శక్తులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. మహిళలు, దళితులు, ఆదివాసీ, మైనార్టీల హక్కుల రక్షణలో పార్టీ మొనగాడిలా నిలబడాలన్నారు. నాయకులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, చర్ల మండల కార్యదర్శి మచ్చా రామారావు పాల్గొన్నారు.

భవిత కేంద్రం సందర్శించిన కలెక్టర్

భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

కొత్తగూడెం గణేష్ టెంపుల్, ఫిబ్రవరి 21: కొత్తగూడెం రైటర్ బస్తీ లోగల ప్రత్యేక అవసరాల పిల్లల వనరుల (భవిత) కేంద్రాన్నికలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం సందర్శించారు. పిల్లలకు ఏయే ఉపకరణాలు కావాలో తెలుసుకున్నారు. డీఈవో వెంకటేశ్వరచారి, సమ్మిళిత విద్య కో-ఆర్డినేటర్ సైదులు, ఆర్‌పీలు శ్రీరామ్, కనకదుర్గ, అరుణకుమారి, అనిత పాల్గొన్నారు.

శివుడి విగ్రహ ప్రతిష్ఠలో మాజీ ఎమ్మెల్యే రేగా

పూజలు చేస్తున్న రేగా కాంతారావు

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 21:మండలంలోని కట్టుమల్లారం పంచాయతీ గన్నెబోయినగుంపు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివుడి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు శుక్రవారం దర్శించుకొని పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముద్దంగుల కృష్ణ, చారి, మణుగూరు పట్టణ కో కన్వీనర్ నూకారపు రమేశ్, గుర్రం సృజన్, అడ్వకేట్ గద్దల సాంబ తదితరులు పాల్గొన్నారు.

అదనపు డీఆర్‌డీవో పర్యటన

అశ్వారావుపేట, ఫిబ్రవరి 21: మండలంలోని పండువారిగూడెం, ఊట్లపల్లి గ్రామాల్లో అదనపు డీఆర్‌డీవో ఎన్.రవి శుక్రవారం పర్యటించారు. పండువారిగూడెంలో ఫాం పాండ్ పనులను, కూలీల హాజరు పట్టీను పరిశీలించారు. పనుల నిర్వహణ, నాణ్యతపై ఈజీఎస్ సిబ్బందికి సూచనలు చేశారు. ఊట్లపల్లి పంచాయతీ నర్సరీని సందర్శించారు. మొక్కల నాణ్యతను పరిశీలించారు. ఈజీఎస్ ఏపీవో రామచంద్రరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యపై ఫిర్యాదులకు 08744-241950

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): తాగునీరు రాకపోయినా, పైప్‌లైన్ లీకవుతున్నా, మంచీటి సరఫరాకు సంబంధించిన ఇలాంటి ఏ సమస్య ఎదురైనా సరే.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా 08744-241950 నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో ప్రజలను కోరారు. వేసవిలో తాగునీటి సమస్యల పరిష్కారంపై సంబంధిత అధికారులు ఏమాత్రం స్పందించకపోయినా/నిర్లక్ష్యంగా వ్యవహరించినా కూడా ఐడీవోసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ నంబరుకు ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. రాష్ట్ర స్థాయిలో ఏర్పాటైన టోల్ ఫ్రీ 18005994007 నంబరుకు కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్‌ను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

అకాల వర్షంతో రైతుల ఆందోళన

చండ్రుగొండ/అన్నపురెడ్డిపల్లి/టేకులపల్లి, ఫిబ్రవరి 21: చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, టేకులపల్లి మండలాల్లో శుక్రవారం సాయంత్రం అకాల వర్షం కురవడంతో రైతులు ఆందోళన చెందారు. పంట కల్లాల్లో ఆరబోసిన మిరపకాయలు తడవకుండా పట్టాలు కప్పేందుకు నానా తంటాలు పడ్డారు. కొన్నిచోట్ల అప్పటికప్పుడు పట్టాలు దొరక్కపోవడంతో మిరపకాయలు తడిచాయి. టేకులపల్లి మండలంలోని కొన్నిచోట్ల మొక్కజొన్న నేలకు ఒరిగింది.

ఆటోలకు నంబర్ స్టిక్కర్లు

భద్రాచలం: ఆటో డైవర్లకు నంబర్ స్టిక్కర్లు అందజేస్తున్న సీఐ రమేశ్

భద్రాచలం, ఫిబ్రవరి 21: జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సొంత ఖర్చులతో పట్టణంలోని 1500 ఆటోలకు గుర్